


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త


## మండలస్థాయిలో గణిత ప్రతిభా పరీక్ష

**గుమ్మడిదల, నవంబరు 29, ప్రభాతవార్త:** గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని మండలస్థాయిలో గుమ్మడిదల మండల గణిత ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గణిత ప్రతిభా పరీక్షను మండల విద్యాధికారి రాంబాబు సమక్షంలో గుమ్మడిదల కేంద్రంలో నిర్వహించారు. ప్రతిభా పరీక్షకు సంబంధించి ప్రశ్నాపత్రాలను గుమ్మడిదల, కానుకుంట, నల్లవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుబ్బలక్ష్మి, నీరజ, పద్మావతిలు తెరిచి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణితం విద్యార్థులలో సృజనాత్మకశక్తిని పెంపొందిస్తుందని, విద్యార్థుల మేధస్సును వేగవంతంగా ఆలోచింపజేయటంలో గణితం ప్రముఖపాత్ర వహిస్తుందని తెలిపారు. విద్యార్థులకు బెస్ట్ విషెస్ చెప్పారు. ఈ పరీక్షలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం, అనంతారం, కానుకుంట, నల్లవల్లి విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు రూపొందించాలి

**సిద్దిపేట రూరల్, నవంబరు 29, ప్రభాతవార్త:** శాస్త్ర సాంకేతిక రంగంలో ప్రపంచం పరుగులు తీస్తున్న సమయంలో విద్యార్థిదశ నుంచే శాస్త్రీయదృక్పథం విద్యార్థులు అలవర్చుకోవాలని పిఆర్‌టియు నాయకులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల డా॥అబ్దుల్ కలాం అజాద్ ప్రాంగణంలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 3 రోజుల పాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి ఇన్‌స్పైర్(వైజ్ఞానిక ప్రదర్శన)ను శుక్రవారం పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర్‌శర్మలతో కలిసి తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక ఉపయోగించి వాతావరణ కాలుష్యాన్ని తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు, సమాజానికి ఉపయోగపడే ఆవిష్కరణలు విద్యార్థులు రూపొందించాలన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీ అందరికీ ఉపయోగపడాలన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆయన వెంట పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

## ప్రతి కేసులో పారదర్శకత ముఖ్యం

**సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ**



వార్షిక తనిఖీని నిర్వహిస్తున్న సిపి అనురాధ

**దుబ్బాక, నవంబరు 28, ప్రభాతవార్త:** పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి కేసులో పారదర్శకంగా వ్యవహరిస్తూ, పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరుగుతుందని ప్రజలల్లో నమ్మకం కలిగేలా ప్రతి పోలీస్ అధికారి వ్యవహరించాలని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ అన్నారు. శుక్రవారం దుబ్బాక పట్టణ పరిధిలోని దుబ్బాక పోలీస్ స్టేషన్, అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని భూపంల్లి పోలీస్ స్టేషన్‌ని సిద్ధిపేట పోలీస్ కమిషన్ డాక్టర్ అనురాధ వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను, సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ ప్రాంతాన్ని, పార్ట్ 2 మ్యాప్, స్టేషన్‌లో రూంలను, కిట్ ఆర్టికల్‌ని, రెస్ట్ రూంని, రికార్డు రూంలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి కేసులో పారదర్శంగా వ్యవహరిస్తూ, క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని తెలిపింది. పోలీస్ స్టేషన్‌కి వచ్చే ప్రతి దరఖాస్తుకు రిసిప్ట్ ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్క అధికారి అంకిత భావంతో విధులు నిర్వహించాలని అదే సమయంలో ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని సూచించారు. ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలనుకు ప్రతి అధికారి దృష్టి సారించాలన్నారు. ఇసుక, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలని సూచించారు. సీజ్ చేసిన వాహనాల అడ్రస్‌లు తెలుసుకుని సంబంధిత యజమానులకు అప్పగించాలని తెలిపారు. డయల్ 100కి వెంటనే రెస్పాండ్ కావాలి అని తెలిపారు. విపిఓ వ్యవస్థను మరింత బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక సిఐ శ్రీనివాస్, ఎస్ఐ గంగరాజు, భూంపల్లి ఎస్ఐ హరీష్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్లు శ్రీధర్ గౌడ్, సిసిఆర్బి రామకృష్ణ, కమలాకర్, సిసి నితిన్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ నాగేశ్వర్ రావు, బాబు, రవీందర్, వెంకటేశ్వర్లు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఉద్యమం ఆగదు



చెన్నంశెట్టి ఉదయకుమార్‌ను అరెస్టు చేసిన పోలీసులు

**గుమ్మడిదల, నవంబరు 29, ప్రభాతవార్త:** లగచర్ల బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేస్తుందని బిజెపి ఓబిసి జిల్లా కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్ల బాధితులకు అండగా నిలిచేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుమ్మడిదల మండల కేంద్రంలోని జిల్లా బిజెపి ఓబిసి కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్‌ను గుమ్మడిదల పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కుమార్ మాట్లాడుతూ లగచర్ల భూ బాధితులకు అండగా నిలుస్తున్న బిజెపి నాయకులను రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయించటం సరికాదని అన్నారు. వారికి న్యాయం జరిగేంతవరకు బిజెపి పార్టీ ఎల్లప్పుడు బాధితులకు అండగా ఉంటుందని తెలిపారు.

## దీక్షాదివస్ పేరుతో బిఆర్ఎస్ దొంగ నాటకాలు



విలేకరులతో మాట్లాడుతున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేందర్

**చిన్నకోడూరు, నవంబరు 29, ప్రభాతవార్త:** నీళ్లు, నిధులు, నియామకాలు అనే ఉద్దేశ్యంతో ఏర్పాటైనా తెలంగాణ రాష్ట్రాన్ని తమ స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ సంపదను దోచుకున్న దొరల పాలనకు ప్రజలు విముక్తి పలికారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనకు ప్రజల నుంచి వస్తున్న అదరణ జీర్ణించుకోలేక బిఆర్ఎస్ నాయకులు దీక్షా దివస్ పేరుతో దొంగనాటకాలు అడుతున్నారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నంత కాలం ఉద్యమకారులను తెలంగాణ ప్రజలను పట్టించుకొని బిఆర్ఎస్ నాయకులు నేడు ఉద్యమాల నుంచి పుట్టిన పార్టీ బిఆర్ఎస్ అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. ధర్నా చౌక్‌ను ఎత్తివేసిన నాయకులు నేడు చిలుకపలుకులు పలుకున్నారని పేర్కొన్నారు. దొరలు రెచ్చగొట్టి ఎంతో మందికి తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. తెలంగాణ వాదాన్ని అనాడు సిడబ్ల్యుసి సమావేశంలో నాలుగు గంటల పాటు తెలంగాణ వాదిగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను అప్పటి డిప్యూటి సిఎం నేటీ ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ వివరించి ఒప్పించి తెలంగాణ సహకారమయ్యేలా సోనియాగాంధీని ఒప్పించారని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీయే ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. సమావేశంలో పార్టీ నాయకులు సందబోయిన పర్శరాం, కొమ్ము ప్రశాంత్, మంత్రి సురేందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కారును గద్దె దించేవరకు పోరాటం

**సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్ర సాధన కోసం చెమట చుక్కలు చిందించిన ఉద్యమకారులందరినీ పార్టీ తప్పకుండా కాపాడుకుంటుందని..దొంగలను మళ్ళీ పార్టీలో చేర్చుకునే ప్రసక్తి లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. దీక్షా దివస్ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి రంగధాంపల్లి అమరవీరుల స్థూపం వద్ద ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.అనంతరం ఫోటో గ్యాలరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొందరూ దొంగలు పార్టీలోకి వచ్చి పందికొక్కుల్లాగా తిని మళ్లీ పోయారని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణను కాపాడాలని కొన్ని నిర్ణయాలు తీసుకున్నారని పార్టీని వదిలి వెళ్లి వారికి పార్టీలో మళ్లీ చోటు లేదన్నారు. తెలంగాణ సాధన కోసం కెసిఆర్ చేసిన పోరాటాలు మరవలేనివన్నారు. రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ ప్రకటన కెసిఆర్ త్యాగ ఫలితమేనని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో నవంబరు 29 దీక్షాదివస్‌కు చాలా ప్రత్యేకత ఉందన్నారు. కెసిఆర్ కీర్తిని సిఎం రేవంత్‌రెడ్డి తుడిచేయలేవని, తెలంగాణ రాష్ట్రం ఉన్నంత కాలం కెసిఆర్ ఉంటారని తెలిపారు. లగచర్లలో గిరిజనులు కొట్టిన దెబ్బకు ఫార్మా కంపెనీ ఏర్పాటును రేవంత్‌రెడ్డి రద్దు చేసుకున్నారని తెలిపారు. కొత్త ఉత్సాహంతో అందరం ముందుకు సాగుదాం. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దామన్నారు. కెసిఆర్ దీక్షా స్ఫూర్తితో మళ్ళీ సంకల్పం తీసుకొని ప్రజావ్యతిరేక సర్కారును గద్దె దించేవరకు పోరాటం చేద్దామన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### దీక్షా దివస్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న హరీష్‌రావు తదితరులు

## ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శన

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శనలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 29 ప్రభాతవార్త:**


విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శనను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. 337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా వారి నైపుణ్యాలను కనబరిచారు. మెదక్ పట్టణంలో వెస్లీ పాఠశాలలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శన-2024 అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, సంబంధిత ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శనను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతంగా చదువుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలని అన్నారు. విద్యార్థులు సైన్స్, గణితాన్ని ఇష్టపడి చదివి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. సమస్యకు పరిష్కారం చూపడానికి, నూతన ఆవిష్కరణలకు సైన్స్, గణితం దోహదపడుతాయన్నారు. సైన్స్ ఫెయిర్ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు చూపించిన అంశాలను వాటిని ప్రయోగాత్మకంగా అమలు చేసినప్పుడే ఫలితాలు ఉంటాయన్నారు. విద్యార్థినీ విద్యార్థులకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో పాటు విజ్ఞానాన్ని పెంపొందించాలని చెప్పారు. ఆహారం, ఆరోగ్యం, పరిశుభ్రత-53, సహజ వ్యవసాయం-42, రవాణా కమ్యూనికేషన్-70, విపత్తుల నిర్వహణ-43, వ్యర్థాల నిర్వహణ-45, గణిత నమూనాలు-48, ఇన్స్‌పైర్-36 మొత్తం 337 అంశాలలో విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అంతకముందు కలెక్టర్ వైజ్ఞానిక ప్రదర్శనలో పిల్లలు ప్రదర్శించిన అంశాలను పరిశీలించి వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుమల సుహాసిని రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి రాధాకృష్ణ, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి, జడ్పి సిఈఓ ఎల్లయ్య, అకాడమిక్ మానిటరింగ్ అధికారి సుదర్శన్ మూర్తి, ఎంఈవో నీలకంఠం, జిల్లా స్థాయి వివిధ ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి స్మశానవాటికను కాపాడాలి

### -భూ కబ్జాలపై ఉక్కుపాదం మోపుతున్న తహశీల్దార్ సన్మానం

**అమీన్‌పూర్, నవంబర్ 29 ప్రభాతవార్త:**

బీరంగూడ స్మశాన వాటికను తప్పుడు దస్తావేజులతో కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, తక్షణమే స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా నుండి కాపాడాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్‌లు స్థానిక బీరంగూడ ప్రజలతో కలిసి తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్‌లు మాట్లాడుతూ కబ్జాదారులు బీరంగూడ స్మశానవాటికను కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని, బీరంగూడ పలు కాలనీలతో జనాభా విపరీతంగా పెరిగిపోయినందున స్థలం సరిపోక ఇబ్బందులు పడుతుంటే ఉన్న స్థలాన్ని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని, తక్షణమే కబ్జాను అడ్డుకుని వారిపై కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ స్థలాలను కాపాడడంలో ఉక్కు పాదం మోపుతూ కఠినంగా వ్యవహరిస్తున్న తహశీల్దార్ రాధను ఈ సందర్భంగా అభినందించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చిన్న వీరేష్, మకాం మల్లేష్, గుట్టమీది పెంటయ్య, నక్కల కిష్టయ్య, బంటు ప్రవీణ్, బంటు రమేశ్, దండు జ్ఞానేశ్వర్, దండు రాజు, ఎడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

# వసూళ్ల కోసమేనా ఆకస్మిక తనిఖీలు...!?



హుస్నాబాద్ మెడికల్ షాపుల్లో తనిఖీలు చేసిన డ్రగ్ ఇన్‌స్పెక్టర్

**హుస్నాబాద్ రూరల్, నవంబరు 28, ప్రభాతవార్త:** హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో గత 20 రోజుల క్రితం సిద్దిపేట డ్రగ్ ఇన్స్‌పెక్టర్ మెడికల్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి షాపుల్లో గర్భనిరోధక మాత్రలు డాక్టర్ల ప్రిస్కిప్షన్‌లు లేకుండా విక్రయిస్తూ పట్టుబడ్డ వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం.. కనీసం వారి పేర్లు కూడా బయటపెట్టకపోవడం లాంటి సంఘటనలు చూస్తుంటే అధికారులు తనిఖీలకు వచ్చింది మామూళ్ల వసూళ్ల కోసమేనా అనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అయితే ఇదే ప్రాంతంలో ఒక గ్రామానికి చెందిన మహిళ గర్భవిచ్చిన్న మాత్రలు వేసుకుని తీవ్ర రక్తస్రావం అయి చావుబతుకుల మధ్య వరంగల్‌లోని ఎంజిఎమ్ ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డ విషయం తెలిసిందే. ఈ ఘటన వెలుగులోకి వచ్చిన మరుసటి రోజే డ్రగ్ ఇన్స్‌పెక్టర్ హుస్నాబాద్ మెడికల్ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి కొన్ని మెడికల్ షాపుల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా స్టెరాయిడ్స్‌తో పాటు ఆంటీ బయాటిక్స్, గర్భనిరోధక మాత్రలు అమ్ముతుండగా పట్టుకున్న వారిపై కనీసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో, ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే విషయాలు బయటకు పొక్కకుండా చూసుకోవడంలో ఆంతర్యమేంటని ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. అయితే కొన్ని షాపులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నాయని స్వయంగా చెప్పిన డ్రగ్ ఇన్స్‌పెక్టర్ షాపుల పేర్లు, ఎలాంటి మాత్రలు దొరికాయి? వారి వివరాలను ఎందుకు వెల్లడించలేదనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ విషయంలో ప్రభాతవార్త లోతుగా విచారణ చేస్తే మెడికల్ షాపుల నుండి జిల్లా అధికారులకు నెల నెల మామూళ్లు ముడుతుంటాయని, ఈ మధ్య కాలంలో ఇక్కడి నుండి వసూళ్లు కాలేదని అందుకే ఇక్కడికి వచ్చారని పలువురు గుసగుసలాడుతున్నారు. అయితే తనిఖీలకు వచ్చిన డ్రగ్ ఇన్స్‌పెక్టర్‌కు మెడికల్ షాపుల నిర్వాహకులే లంచ్ చేయించారని, అదే సమయంలో నిర్వాహకులంతా రహస్యంగా వెళ్లి కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంలో వారితో కొన్ని రహస్య ఒప్పందాలు జరిగినట్లు విశ్వసనీయ సమాచారం మేరకు తెలుస్తోంది. ఏది ఏమైనా హుస్నాబాద్ మెడికల్ మాయాజాలంపై అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

# మహిళా సంఘాలకు రుణాలు అందించాలి

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 29 ప్రభాతవార్త:**

సకాలంలో రుణాలు మంజూరు చేసి జిల్లా ప్రజల ఆర్థికాభివృద్ధిలో పాలుపంచుకోవాలని, మహిళా సాధికారత లక్ష్యంగా స్వయంసహాయక మహిళా సంఘాలకు రుణాలు అందించాలని, జిల్లాలో రైతుల రుణమాఫీని సమర్థవంతంగా అమలుచేయడంలో బ్యాంకుల సేవా దృక్పథం అభినందనీయమని జిల్లా కలెక్టర్ రాహుల్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంబంధిత వివిధ బ్యాంకు కంట్రోలర్‌లతో జిల్లాలోని డిసిసి, డిఎల్ఆర్సీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల రుణమాఫీ అమలులో బ్యాంకర్ల సేవాదృక్పథం అభినందనీయమని, ఇదే ఒరవడి కొనసాగిస్తూ బ్యాంకర్లు లక్ష్యాలు సాధించాలన్నారు. జిల్లాలో వ్యవసాయరంగానికి, మహిళా సాధికారత లక్ష్యంగా రుణాలను మంజూరు చేయటానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, గత సంవత్సర లక్ష్యాల కంటే మెరుగైన లక్ష్యాలు సాధించడానికి చిత్తశుద్ధితో పనిచేయాలని, ప్రాధాన్యతా రంగానికి బ్యాంకులు పూర్తి లక్ష్యాలు సాధించడానికి కృషి చేయాలన్నారు. పిఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి, ఎస్సీ, మైనారిటీ, గిరిజన సంక్షేమశాఖ రుణ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వార్షిక ప్రణాళిక ప్రకారం వివిధరంగాలలో రూ.5857కోట్ల రుణాల లక్ష్యం ఉండగా, రూ.2646 కోట్ల (45.18%) రుణాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఇందులో వ్యవసాయతర రుణాలు రూ.3671 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ.1663 కోట్లు (45.30%) మంజూరు చేయటం జరిగిందన్నారు. పంటరుణాల లక్ష్యం రూ.2274 కోట్లు ఉండగా, మెదక్ జిల్లాలో రూ.973కోట్లు (42.78%) మంజూరు చేశారన్నారు. ప్రణాళిక ప్రకారం రుణాల లక్ష్యాన్ని మంజూరు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్‌డివో శ్రీనివాసరావు, ఎల్‌డిఎం నరసింహమూర్తి, డిడిఎం నాబార్డ్ కృష్ణ తేజ, ఎల్‌డివో ఆర్బీఐ పల్లవి, ఆర్సెటీ డైరెక్టర్ వి.రాజేంద్రప్రసాద్, వివిధ వాణిజ్య, సహకార, ఆర్ఆర్‌బి బ్యాంకుల కంట్రోలర్స్, ఇతర సీనియర్ డిస్ట్రిక్ట్ డిపార్ట్‌మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

Main-II(MDK).29:Main-II(MDK).29.qxd 11/29/2024 10:13 PM Page 1



## దీక్షా దివస్‌కు తరలివెళ్ళిన బిఆర్ఎస్ నేతలు



తెలంగాణ తల్లివిగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**గజ్వేల్, నవంబరు 29 (ప్రభాతవార్త):** తెలంగాణ ఉద్యమాన్ని మలుపుతిప్పిన అపూర్వ ఘట్టం దీక్షా దివాస్ అని గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారిని స్మరించుకున్నారు. అనంతరం సిద్దిపేటలోని రంగనాథ్‌పల్లి చౌరస్తా వద్ద జరిగిన దీక్షా దివాస్ కార్యక్రమానికి తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, మండల పార్టీ అధ్యక్షుడు బెండె మధు, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, ఉప్పల మెట్టయ్య, బాలమణి, రజితగౌడ్, గంగిశెట్టి రవి, శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, ఆకుల దేవేందర్, ల్యాబ్ రమేష్, జాఫర్‌ఖాన్, ఆర్‌కె.శ్రీను, తలకొక్కుల దుర్గాప్రసాద్, మర్కంటి కనకయ్య, బొగ్గుల చందు, మర్రిస్వామి, నవాజ్‌మీరా, యువజన అధ్యక్షుడు గడియారం స్వామిచారి, ఎల్ల వెంకటేశం, కాటు కళ్యాణ్, మల్లేశం, రమేష్ పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులను పరిశీలించిన కౌన్సిలర్

**నర్సాపూర్ నవంబర్ 29. ప్రభాతవార్త.**:నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు లో జరుగుతున్న రోడ్డు మరమ్మత్తు పనులను శుక్రవారం 2 వ వార్డు కౌన్సిలర్ లతా రమేష్‌యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈ వార్డులోని వినాయక్ నగర్ కాలనీ లోని మురికి కాల్వల పై ఉన్న కప్పు పనులను మరమ్మత్తు పనులు అదేవిదంగా అంతర్గత రోడ్లలో ఏమైనా గుంతలు పడిన,పాడైపోయిన రోడ్లను మరమ్మత్తులు చేయడం జరుగుతుంది. అంతర్గత రోడ్లతో పాటు రోడ్లపై ఉన్న మురికి కాలువల పైన ఉన్న కప్పులు పాడైపోయిన వాటిని మరమ్మత్తులు చేస్తున్నట్లు కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ తెలిపారు .ఈ రెండవ వార్డు లో ఎక్కడైనా అంతర్గత రోడ్లు పాడైపోయినచో వెంటనే మరమ్మతులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ సమయంలో వార్డు కౌన్సిలర్ లతా రమేష్ యాదవ్ తో పాటు వార్డు ఆఫీసర్ ఆంజనేయులు సిబ్బంది తదితరులు ఉన్నారు

.

## మండలంలో బిజెపి బూత్ కమిటీల ఏర్పాటు

**నర్సాపూర్ నవంబర్ 29. ప్రభాతవార్త.** :నర్సాపూర్ మండలంలో బిజెపి పార్టీ బూత్ కమిటీలను ఏర్పాటు చేస్తున్నారు.గురువారం బిజెపి మండల ఇంచార్జ్ రాజ్ మల్లారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేష్ ఆధ్వర్యంలో నర్సాపూర్ మండల పరిధిలోని నత్నాయపల్లి, కాగజ్ మద్దూర్, గూడెంగడ్డ, రామచంద్రపూర్,చెన్నారెడ్డిపల్లి తదితర గ్రామాల్లో బిజెపి బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని బూత్ కమిటీలను ఏర్పాటు చేసి బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయనున్నట్లు వారు తెలిపారు. ఈ గ్రామాలకు చెందిన స్థానికులే భూత్ కమిటీల్లో కార్యవర్గ కమిటీ లో ఉన్నందున గ్రామస్తులందరిని బిజెపి పార్టీ వైపు మా మరల్చి బిజెపి పార్టీలో చేర్చుకోవడం జరుగుతుందన్నారు. దీంతో గతంలో కంటే నర్సాపూర్ మండలంలో బిజెపి పార్టీ బలోపేతం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఓబీసీ మోర్చాఅసెంబ్లీ కన్వీనర్ ఎల్లం, మండల అధ్యక్షుడు నీలి నాగేష్ బీజేవైఎం అధ్యక్షులు పేట రాజేష్, బూత్ అధ్యక్షులు సాయినాథ్, ప్రేమ్ దాస్, రవి, రాజు, నితీష్ సత్యనారాయణ, అశోక్, భూత అధ్యక్షులు హరిహర గౌడ్, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేంతవరకు పోరాటం

**మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ**

**శివ్వంపేట,నవంబరు 29 ( ప్రభాతవార్త ):** కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్ద దించేంతవరకు పోరాటం చేస్తామని మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ అన్నారు. శుక్రవారం మెదక్ దీక్ష దివాన్ కు శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండల పార్టీ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చకుండా ప్రజలను ఇబ్బంది పెడుతూ నిర్లక్ష్యం వహిస్తుందని. మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఉద్యమస్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్య దించేంతవరకు పోరాటం చేస్తామని, రానున్న రోజుల్లో విజయం సాధించేది బీఆర్ఎస్ పార్టీయేనని ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామని అన్నారు. కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నాగేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజశేఖర్ గౌడ్, నాయకులు ఆకుల శీను,జగన్ రెడ్డి, సిల్వేరి వీరేశం,మాజీ సర్పంచులు చంద్రకళ శ్రీశైలం, కన్నారం దుర్గేష్, బలమణి నరేందర్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్ తో విద్యార్థుల్లో విజ్ఞానం పెరుగుదల

**నర్సాపూర్ నవంబర్29. ప్రభాతవార్త.**:పాఠశాలల్లో సైన్స్ ఫెయిర్ నిర్వహించడంతో విద్యార్థుల్లో విజ్ఞానం పెంపొందుతుందని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్పగారి అశోక్ గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలోని అక్షర ప్లానెట్ స్కూల్ లో సైన్స్ ఫెయిర్ ను ఘనంగా నిర్వహించారు .ఈ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు.

ఈ సైన్స్ ఎగ్జిబిషన్ చూసిన మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ విద్యార్థులను సైన్స్ గురించి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర స్కూల్లో ఏర్పాటు చేసినటువంటి సైన్స్ ఫెయిర్ చాలా అద్భుతంగా ఉందన్నారు. చిన్నపిల్లల నుంచి పెద్ద పిల్లల వరకు చేసినటువంటి వాళ్ల సృజనాత్మక శక్తి భావితరాలలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. దీంతోవిధ్యార్థులు సైంటిస్టులుగా మారుతారని అన్నారు. ఇలాంటి సైన్స్ ఫెయిర్ విధ్యార్థుల్లో జ్ఞాపకశక్తిని మరియు విజ్ఞానాన్ని పెంపొందించడంలోఎంతో సహకరిస్తున్నందని తెలిపారు. ఈమేరకు ఈ సైన్స్ ఫెయిర్ ఏర్పాటుతో విధ్యార్థులు జీవితంలో తాను అనుకున్న లక్ష్యాలను చేరి ఉన్నతస్థాయి లో ఉంటారని అన్నారు. ఈమేరకు ఈ సైన్స్‌ఫెయిర్ ఇంత అద్భుతంగా ఏర్పాటు చేసిన అక్షర స్కూల్ మేనేజ్మెంట్ ఇందులో పాల్గొన్న విధ్యార్థులను ఆయన అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అక్షర స్కూల్ డైరెక్టర్ డాక్టర్ నల్లగండ్ల అశోక్ కుమార్, ప్రిన్సిపల్ రాశి, టీచర్లు సుమిత్ర, లత స్రవంతి, మోనిక మొదలైన వారు పాల్గొన్నారు.

## సొసైటీలో అక్రమాలపై ప్రశ్నిస్తే బెదిరింపులు

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో జరుగుతున్న అక్రమాలపై ఎంసీ సమావేశంలో ప్రశ్నిస్తే చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి పోలీసులకు పట్టిస్తానంటూ బెదిరింపులకు పాల్పడ్డారని సొసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రైతుల ప్రయోజనం కోసం తాను ప్రశ్నిస్తే చైర్మన్ తనను తప్పుపడుతున్నారని తెలిపారు. గోదామును హైదరాబాద్ డిఫెన్స్ అకాడమీకి అద్దెకు ఇవ్వగా కరోనా పేరుతో రాయితీ ఇచ్చారని, రైతుల నుంచి మాత్రం తీసుకున్న అప్పుకు ఏలాంటి రాయితీ లేకుండా వసూలు చేశారని పేర్కొన్నారు. టెండర్లు లేకుండా సొసైటీ భవనాలు నిర్మించారని, సొసైటీ ఆవరణలో నిర్మిస్తున్న భవనానికి కూడా టెండర్ వేయకుండా పనులు చేయిస్తున్నారని ఆరోపించారు. చైర్మన్ ఏకపక్షంగా వ్యవహరించి గత పాలకవర్గం చేసిన అవినీతి, అక్రమాలను కొనసాగిస్తున్నారని ధర్మారెడ్డి ఆరోపించారు.

# రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీచేసిన సిఎం రేవంత్‌రెడ్డి

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి**

**గజ్వేల్,నవంబరు 29 (ప్రభాతవార్త):** తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోఉన్న రైతులందరికీ పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 30వ తేదీ శనివారం రైతుల పండుగను మహబూబ్‌నగర్ జిల్లాలోని అమిస్థాపూర్‌లో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి గజ్వేల్ నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివెళ్ళి విజయవంతం చేయాలన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, రైతులకు మేలు చేసేవిధంగా రూ.2 లక్షల వరకు రుణమాఫీని పూర్తిస్థాయిలో చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఏఒక్కరికి రుణమాఫీ కాలేదనేది ఉండ దని, ఈ ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారమే రైతులకు రుణమాఫీ చేశామన్నారు. గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్ఆర్ఈజిఎస్ నుండి రూ.9 కోట్లు మంజూరు చేశారని, గతంలో సైతం ఎస్‌జిఎఫ్ నుండి రూ.10 కోట్లు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి3500ఇండ్లుఇందిరమ్మ పథకం కింద మంజూ రయ్యాయని, వాటి ఎంపిక కొరకు ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశామన్నారు. ఇందిరమ్మ కమిటీల ద్వారా ఇండ్లులేని నిరుపేదలను ఎంపికచేసి ఇందిరమ్మ



సమావేశంలో మాట్లాడుతున్న తూంకుంట నర్సా రెడ్డిరైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఇండ్లకు నిధులు మంజూరు చేస్తామన్నారు. త్వరలో ఆర్‌అండ్‌ఆర్ కాలనీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని తీసుకువచ్చి ఆర్‌అండ్‌ఆర్ కాలనీసమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలోగజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు సుభాష్‌చంద్రబోస్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, కొండపాక శ్రీనివాస్ రెడ్డి, మోహన్, కొనమైన కన్నాయాదవ్,న్యాయవాది అశోక్‌రెడ్డి, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, మాజీ అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, నేత నాగరాజు, గంగిశెట్టి రాజు, భద్రి, రాంచంద్రాచారి, గాడిపల్లి బలరాం, నేత నాగరాజు, కుమార్, మల్లేశం, శ్రావణ్‌కుమార్, సొక్కం సురేష్, దయ్యాల యాదగిరి ు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కార్తీకోత్సవాలు ప్రారంభం

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, నవంబరు 29,** ప్రభాతవార్త: లోకకళ్యాణార్థం మూడు రోజుల పాటు నిర్వహించే కార్తిక మహోత్సవాలను శుక్రవారం ఉదయం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. భారతీ నగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో కమ్యూనిటీ హాల్‌లో వేద మంత్రాలు మధ్య గోపూజ, గణపతి పూజ, కలశ స్థాపన పూజా కార్యక్రమాలతో ఉత్సవాలను ప్రారంభించారు. మహత్సవంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు కుంకుమార్చన పూజా కార్యక్రమాలు భక్తి శ్రద్దలతో నిర్వహించారు. యాగశాలలో లక్ష్మీ గణపతి హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్తీక దీపోత్సవ మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం సాయంత్రం నిర్వహించిన శోభాయాత్రకనుల పండువగా కొనసాగింది. ఎల్ఐజి బస్టాండ్ నుంచి ప్రారంభం అయిన శోభాయాత్ర కాలనీలోని కమ్యూనిటీ హాల్ వరకు కొనసాగింది. శోభాయాత్రను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెన్నవరం ఆదర్శరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ సొసైటీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, డైరెక్టర్లు, కాలనీ వాసులు పాల్గొన్నారు. కార్యక్రమంలో



కార్తీకోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు.

## నర్సాపూర్‌లో దీక్షాదివస్ కార్యక్రమం

**నర్సాపూర్‌లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం...**



నర్సాపూర్ లో కేసిఆర్‌కు పాలాభిషకం చేస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నర్సాపూర్ నవంబరు 29. ప్రభాతవార్త.**:తెలంగాణ రాష్ట్రసాధన పోరాటంలో చారిత్రాత్మక రోజైన నవంబర్ 29 న మెదక్ లో నిర్వహించనున్న దీక్ష దివాస్ కార్యక్రమానికి నర్సాపూర్ నుండి ఎమ్మెల్యే సునీత రెడ్డి నేతృత్వంలో బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. శుక్రవారం నాడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రాష్ట్ర టిఆర్ఎస్ శాఖ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో నర్సాపూర్ లో ని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ సీఎం కెసిఆర్ చిత్రపటానికి టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే సునీతారెడ్డి పాలాభిషేకం చేశారు అనంతరం మెదక్ లో జరిగే దీక్ష దివాస్ కార్యక్రమానికి బిఆర్ఎస్ శ్రేణులుతరలివెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నహీముద్దీన్, మాజీ జెడ్పిటిసిలు, బాబ్యా నాయక్, పబ్బ మహేష్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు, చంద్రా గౌడ్, కల్లూరిహరికృష్ణ, నాయకులు, పంబాల బిక్షపతి, మాజీ సర్పంచులు, కర్ణాకర్, సామ్య నాయక్, శ్రీశైలం, శివకుమార్,సేనాధిపతి,జితేందర్‌రెడ్డి,ఊమ్లానాయక్, నియోజకవర్గ చస్థాయి ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.

### మహబూబ్‌నగర్ జిల్లాలో రైతు పండుగ

**-మండలంలో వీడియో కాన్ఫరెన్స్‌లో లైవ్ టెలికాస్ట్**

**న్యాల్‌కల్/మనూర్/ఝరాసంగం, నవంబరు 29,** ప్రభాతవార్త: ప్రజా పాలన విజయోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 30న మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్‌లో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు న్యాల్‌కల్, మనూర్, ఝరాసంగం మండలాల వ్యవసాయ అధికారులు అభినాష్‌వర్మ, మహేష్ చౌహాన్‌లు, ఝరాసంగం పిఏసిఎస్ చైర్మన్ గౌసొద్దిన్‌లు వేరు వేరుగా తెలిపారు. న్యాల్‌కల్ మండలంలోని ముంగి రైతు వేదిక, మనూర్‌లోని రైతు వేదికలో మధ్యాహ్నం 2 గంటలకు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రులు హాజరై రాష్ట్ర రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారన్నారు. రైతులు రుణమాఫి, వ్యవసాయ పథకాలు, వ్యవసాయంలో అధునిక సాంకేతిక పద్దతులతో పంటు సాగుపై ముఖ్యమంత్రి వివరిస్తారన్నారు. మండలాల రైతులు రైతు వేదికలో ఏర్పాటు చేసే వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనాలనిఆయా మండలాల వ్యవసాయ అధికారులు, సొసైటి చైర్మన్‌లు ఆయా మండలాల ప్రజలకు సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**-బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి**



బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరిని అడ్డుకుంటున్న పోలీసులు

**రామచంద్రాపురం, నవంబరు 29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి విమర్శించారు. శుక్రవారం బిజెపి ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద చేపట్టిన మహా ధర్నాలో పాల్గొనేందుకు పార్టీ నాయకులతో కలిసి వెళుతున్న జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డిని పోలీసులు ముందస్తుగా హౌజ్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమించే హక్కు ప్రతి ఒక్కరికి ఉందని గుర్తు చేశారు. గురుకులాల్లో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ధర్నాలు నిర్వహిస్తుంటే ప్రభుత్వం అడ్డుకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. పోలీసులతో తమను అడ్డుకోవడం ప్రజాస్వామ్యం కాదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పడం తధ్యమని గోదావరి అంజిరెడ్డి జోష్యం చెప్పారు.

## మెడికల్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



మెడికల్ సీటు సాధించిన విద్యార్థిని సన్మానిస్తున్న టీబేస్ నాయకులు

**జహీరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఎంబిబిఎస్ ప్రవేశం పొందిన, ఉపాధ్యాయురాలిగా నూతనంగా విధుల్లో చేరిన బంజారా విద్యార్థికి, ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయుడిని (పవార్ వెన్నెల (ఎంబిబిఎవిద్యార్థిని, ఉపాధ్యాయులు ప్రియాంక రాథోడ్, సుదాకర్) టబేస్ జహీరాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీబేస్ రాష్ట్ర, జిల్లా, డివిజన్, మండల కమిటి బాధ్యులు డాక్టర్ తులసరాంరాథోడ్, అర్జున్ చైహాన్, డాక్టర్ సునీల్‌కుమార్, తుకారామ్ చవాన్, హన్మంత్ పవార్, రమేష్ బానోత్, హీరాలాల్ చవాన్, సుభాష్ రాథోడ్, జైసింగ్ చవాన్, నాను సింగ్, చందర్ పోలీస్, లాల్‌సింగ్ సర్వేయర్, సిఆర్‌పి వేణుకుమార్, శంకర్, కిషన్ కండక్టర్,రాంశెట్టి పూజారి తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఆర్టీసిలో కార్తీక మాస వనభోజనాలు



జహీరాబాద్, బాద్‌లో కార్తీక వన బోజనాలు

**జహీరాబాద్, నవంబరు 29, ప్రభాతవార్త:** పట్టణంలోని ఆర్‌టిసి డిపోలో శుక్రవారం కార్తీక వనభోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్‌ఎం ప్రభులత హాజరై డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సదర్భంగా సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించి పోటీల్లో ప్రతిభ చాటిన సిబ్బందికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ జాకీర్ హుస్సేన్, గ్యారేజ్ సూపర్‌వైజర్ తిరుమలేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకు సర్కారు సిఎం సహాయనిధి అందిస్తుంది

**నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి: హరికృష్ణ**

**సిద్దిపేట అర్బన్, నవంబరు 29, ప్రభాతవార్త** :సిఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిందని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. రాంసాగర్ గ్రామానికి చెందిన లబ్దిదారురాలు చంద్రకళకు శుక్రవారం రూ.27 వేల సిఎం సహాయ నిధి చెక్కును అందించి మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి పేదవాడికి సిఎం సహాయనిధి అందిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు పేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కృషి చేస్తుందన్నారు. బాధితులకు సిఎం సహాయ నిధి చెక్కులు గానీ ఎల్‌ఓసి గానీ అవసరం ఉంటే జిల్లా ఇంచార్జి మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకెళ్లగానే మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. పేదల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ సర్కారుకు ప్రతి ఒక్కరూ అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మండ పాండు,భిక్షపతి, రాజిరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సీతబాలు, వనజు పాల్గొన్నారు.

## సొసైటీలో ఏలాంటి అక్రమాలకు తావులేదు

**-చైర్మన్ రాంరెడ్డి వివ**

**ఘట్‌కేసర్, నవంబర్ 29, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘంలో ఏలాంటి అవినీతి, అక్రమాలు లేకుండా రైతులకు సేవలు అందిస్తున్నామని చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి అన్నారు. సొసైటీ కార్యలయంలో ఆయన మాట్లాడుతూ డైరక్టర్ తమపై చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. ఎంసీ సమావేశంలో గొడవ చేయడంతోనే పోలీసులను పిలుస్తానని హెచ్చరించామని, గత పాలకవర్గంలో హాయంలో ఉద్యోగుల నియామకాలు జరిగాయని తమ హాయాంలో ఏలాంటి సిబ్బంది నియామకం చేయలేదన్నారు. విత్తనాలు, ఎరువులు ఒక దగ్గర ఉండటంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అందుకే నూతన భవనం నిర్మిస్తున్నామని, ఈనిర్మాణం టెండర్ పరిధిలోకి రాదని, రికార్డు చేయిస్తామని ఆయన వివరణ ఇచ్చారు. డైరక్టర్ ధర్మారెడ్డి అనేక సార్లు సొసైటీ సమావేశాల్లో గొడవలు చేసి తన ప్రతిష్టికు భంగం కల్గించేలా ప్రవర్తిస్తున్నారని తనకు అవగాహన లేకుండా తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని రాంరెడ్డి హితవు పలికారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



శ్రీ శివపార్వతుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు దృశ్యం

**వర్గల్, నవంబరు 29 (ప్రభాతవార్త):**వర్గల్ శంభుగిరి కొండ గుహలో వెలసిన అన్నపూర్ణ సమేత స్వయంభూ శంభులింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వీరభద్రస్వామి ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. గురువారం అర్ధరాత్రి నుండి భద్రకాళి ప్రస్తాయనం విశేష పంచామృత అభిషేకం సేవలు వైభవంగా జరిగాయి. అలాగే శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో పల్లకిపై ఊరేగింపుగా తీసుకువచ్చి అందంగా అలంకరించిన పచ్చని పందిళ్ళలో అధిష్టింపజేసి స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించి పునీతులయ్యారు. అనంతరం అగ్నిగుండ ప్రవేశాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు శివస్వాములు, భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదము అందజేశారు.

## అక్రమ అరెస్టులు సరికాదు

**-బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్**



గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో బిజెపి నాయకులు

**గజ్వేల్,నవంబరు 29 (ప్రభాతవార్త):**అక్రమ అరెస్టులు సరికాదని గజ్వేల్ పట్టణ బిజెపి అధ్యక్షుడు మనోహర్‌యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానికవిలేకరులతో మాట్లాడుతూ గురుకులాల్లో తరచూ ఫుడ్ పాయిజనింగ్ జరిగినా ప్రభుత్వం పట్టించుకోవడంలేదని, ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యార్థులు ప్రాణాలు కోల్పోయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడడంలేదన్నారు. గురుకులాల్లో పెట్టే ఆహారం తిని అనేక మంది పిల్లలు అస్వస్థతకు గురై పభుత్వాసుపత్రిలో చేరారని, గత 25 రోజుల నుండి గురుకుల విద్యార్థిని నిమ్స్ ఆసుపత్రిలో నరకం అనుభవించి ప్రాణాలు విడిచిందని, విద్యార్థిని తల్లిదండ్రులను పరామర్శించడానికి వెళ్ళాలనుకుంటే పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడం సిగ్గుచేటన్నారు. తెల్లవారుజామునే గజ్వేల్ పోలీసులు బిజెవైఎం అధ్యక్షుడు మెతుకు కరుణాకర్, జూపల్లి సాయికిరణ్, మద్దూరి నర్సింహ, చెప్యాల వెంకట్‌రెడ్డి, బారు అరవిందలను అదుపులోకి తీసుకొని సొంత పూచీకత్తుపై సాయంత్రం విడిచిపెట్టారు.

### ఆర్టీసీ డిపోలో కార్తీకమాస వనభోజనాలు

**గజ్వేల్ టౌన్, నవంబరు 29 (ప్రభాతవార్త):**గజ్వేల్-ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో ప్రాంగణంలో గత రెండు రోజుల నుండి కార్తీకమాస వనభోజనాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు అందరూ రెండు రోజుల నుండి సాంస్కృతిక కార్యక్రమాలు ఆటలు, పాటలతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిపో మేనేజర్ పవన్ మాట్లాడుతూ ఆర్టీసీ ఎండి ఆదేశాల మేరకు గత రెండు రోజుల నుండి ఆర్టీసీ డిపో ప్రాంగణంలో కార్తీకమాస వనభోజనాల కార్యక్రమం నిర్వహించడంజరిగిందని, ఉద్యోగులు అందరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. డిపో వద్ద రెండు రోజుల పాటు పండుగ వాతావరణం నెలకొన్నదన్నారు. ఉద్యోగులు అందరూభాగస్వాములతోఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ యూనియన్ నాయకులు, కార్మికులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**-జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి**

**గజ్వేల్, నవంబరు 29 (ప్రభాతవార్త):**కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సా రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని లక్ష్మీప్రసన్న కాలనీలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గాడిపల్లి శ్రీనివాస్‌కు సంబంధించిన రీవా ఇంజనీరింగ్స్ కన్‌స్ట్రక్షన్స్ కంపెనీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల సంక్షేమం కోసం, బడుగు బలహీన వర్గాల కోసం పనిచేస్తున్నారన్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ కృషి ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు సుభాష్‌చంద్రబోస్, ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, కొండపాక శ్రీనివాస్‌రెడ్డి,మోహన్, కొనమైన కన్నాయాదవ్, న్యాయవాది అశోక్‌రెడ్డి, పద్మశాలి సంఘం యువజన అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం, మాజీ అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, నేత నాగరాజు, గంగిశెట్టి రాజు, భద్రి, రాంచంద్రాచారి, గాడిపల్లి బలరాం, నేత నాగరాజు, కుమార్, మల్లేశం, శ్రావణ్‌కుమార్, సొక్కం సురేష్, దయ్యాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలి

**-ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించిన భూబాధితులు**



విలేకరులతో మాట్లాడుతున్న రైతులు

గజ్వేల్, నవంబరు 29 (ప్రభాతవార్త): టిపుల్ ఆర్ అలైన్మెంట్‌ను మార్చాలని వర్గల్, జగదేవ్‌పూర్, గజ్వేల్ మండలాలకు సంబంధించిన సామలపల్లి, బేగంపేట్, నెంటూర్, ఇటిక్యాల గ్రామాల రైతులు శుక్రవారం గజ్వేల్ ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఫాంహౌజ్ దగ్గరలో ఉండాలనే ఉద్దేశంతో ట్రిపుల్ ఆర్‌ను డిజైనింగ్ చేశారని, కేంద్ర ప్రభుత్వం జివో ప్రకారం గజ్వేల్ పరిధిలో ఉన్న రింగ్‌రోడ్డు నుండి 48 కిలోమీటర్ల దూరంలో ట్రిపుల్ ఆర్ ఉండాలని, ప్రస్తుతం ట్రిపుల్ ఆర్‌ను ఏర్పాటు చేయడంతో చిన్న, సన్నకారు రైతులు ఉన్న భూమిని కోల్పోతున్నారని, ప్రభుత్వం వెంటనే ట్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు మల్లేష్, జోసెఫ్, కనకరాజు, కార్తిక్, అంజయ్య, పాపయ్య, సత్య, మహేష్, రాజమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య నివారణకు తనిఖీలు



యూటర్న్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిశీలిస్తున్న కార్పోరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, నవంబరు29, ప్రభాతవార్త:** రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు రైల్వే ట్రాక్ వద్ద యూటర్న్ వద్ద వాహనాల రద్దీ మూలంగా ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్య నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి శుక్రవారం కార్పోరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ ట్రాఫిక్ సిఐ పవన్, నేషనల్ హైవే డీఈ రమకృష్ణ, వేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ సిగ్నల్స్‌ను ఉపయోగంలోకి తేవాలని, ఉదయం పూట ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. యూటర్న్‌ను రిలయన్స్ పెట్రోల్ పంప్ దగ్గరలో పెట్టాలని కార్పోరేటర్ సూచించగా సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామని అధికారులు వివరించారు. కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ హబీబ్, శామ్యూల్, వినయ్‌కుమార్, ఎల్వర్తి మల్లేష్, బుల్లా అశోక్, రాగం యాదయ్య, మంగలి జగన్, సుంకు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకులు ముందస్తు అరెస్టు




బిజెపి నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించిన దృశ్యం

**న్యాల్‌కల్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఆదివాసుల హక్కుల కొరకు హైద్రాబాద్‌లోని మాసబ్ ట్యాంక్ వద్ద నిర్వహించిన ధర్నాకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు మేరకు మండలం నుంచి తరలివెళుతున్న బిజెపి నాయకులను హద్నూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా బిజెపి మండల ప్రధాన కార్యదర్శిమల్లేష్ గంగ్వార్, బిజెవైఎం మండల అధ్యక్షులు విష్ణుసునార్, నాయకులు మోహన్, సంతోష్‌రెడ్డిలు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో హక్కుల సాధనను అడ్డుకోలేరని గుర్తు చేశారు.

## కారముంగిలో సైన్స్ ల్యాబ్ ప్రారంభోత్సవం

**-ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కారముంగిలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌ను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. గ్రామంలో బిసి కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో విద్య అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కారముంగి ఎత్తిపోతల పథకానికి 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు అయినట్లు, త్వరలోనే పనులను ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డికి నాయకులు, ఉపాధ్యాయులు శాలువాలతో సత్కరించి మెమోంటోను అందచేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రావు, కాంగ్రెస్ నాయకులు గుండేరావు పాటిల్, గడ్డె శివకుమార్ విఠల్‌రావు, అంబాజి, సంతోష్, అనిల్ పాటిల్, సచిన్, బసవరాజ్, నర్సింగ్, ఆకాష్ తదిరులు పాల్గొన్నారు.

## చౌటకూరులో లీకేజిలను పరిశీలించిన ఎఈ

**చౌటకూరు, నవంబరు 29, ప్రభాతవార్త:** లీకేజిలకు చిరునామ చౌటకూరు శీర్షికన ఈ నెల 24న ప్రచురితమైన వార్త కథనానికి ఆర్‌డబ్లుఎస్ ఏఈ నాగరాజు స్పందించి శుక్రవారం గ్రామంలో లీకేజిలను పరిశీలించారు. మండల కేంద్రమైన చౌటకూరులో ఎక్కడో ఒక చోట లీకేజిలు అవుతూనే ఉంటాయని, ఒక చోట రిపేరు చేస్తే మరో చోట లేకేజిలతో నీరు వృధాగా పారుతుండటంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు ప్రభాతవార్త సమస్యలను వెలుగులోకి వెచ్చిన విషయం పాఠకులకు విధితమే. వార్త కథనానికి స్పందించిన ఆర్‌డబ్లుఎస్ ఏఈ నాగరాజు శుక్రవారం గ్రామంలో లీకేజిలను పరిశాలించారు. పైప్‌లైన్ లోతుగా అమర్చకుండా కాంట్రాక్టర్ పైపైనే వేయడంతోనే తరుచూ లీకేజి సమస్యలు వస్తున్నట్లు గుర్తించామని ఏఈ నాగరాజు పేర్కొన్నారు. గ్రామంలో లీకేజి సమస్య శాశ్వతంగా పరిష్కారం అయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని పంచాయితీ కార్యదర్శి నాగరాజును ఆదేశించినట్లు ఏఈ నాగరాజు ప్రభాతవార్తకు వివరించారు.

## న్యాల్‌కల్‌లో 8.2కు పడిపోయిన ఉష్ణోగ్రత

**న్యాల్‌కల్, నవంబరు 29, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు చలి తీవ్రతతో ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే న్యాల్‌కల్ మండలంచలి తీవ్రతలో రెండవ స్థానంలో నిలిచినట్లు వాతావరణ శాఖ అధికారులు దృవీకరిస్తున్నారు. రాష్ట్రంలో 8.1 ఉష్ణోగ్రతతో కొమరం భీం జిల్లా సిర్పూర్ మండలం నిలువగా రెండవ స్థానంలో న్యాల్‌కల్ మండలం 8.2 అత్యల్ప ఉష్ణోగ్రత నమోదయింది. వారం రోజుల క్రితం న్యాల్‌కల్ మండలం 10.0గా నమోదయిన ఉష్ణోగ్రత ఒక్కసారిగా 8.2కు పడిపోవడంతో ప్రజలు చలికి తట్టుకోలేక అల్లాడుతున్నారు. స్వెటర్లు, మంకీ క్యాపులకు గ్రామాల్లో డిమాండ్ బాగా పెరిగింది. ఉదయం, సాయంత్రం ప్రజలు ద్విచక్ర వాహనాలపై ఇండ్ల బటయటకు వెళ్లేందుకు సాహసించడం లేదు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన మాజీ ఎమ్మెల్యే

**నిజాంపేట్, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన నిజాంపేట్‌కు చెందినరాములు, కాశమ్మ, మహమ్మద్ మజీదిలు అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన చికిత్స అందుకునేందుకు మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సిఎంఆర్‌ఎఫ్ పథకంలో డబ్బులను మంజూరు చేయించారు. మంజూరైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను శుక్రవారం రాములుకు 13500, కాశమ్మకు 13500, మహమ్మద్ మజీదికు 11000 చెక్కులను మాజీ ఎమ్మెల్యే అందచేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు లక్ష్మీబాయి రవీందర్‌నాయక్, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## రజాక్ కుటుంబానికి డిసిసి నాయకుని పరామర్శ

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 29, ప్రభాతవార్త:** నారాయణఖేడ్ మున్సిపాలిటికి చెందిన రజాక్ మనుమడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు తెలుసుకున్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం రజాక్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు పండరిరెడ్డి, బి రాజు, మజారోద్దిన్, గౌస్ చిస్తీ, పవన్, షకీల్, సోను ఖలీల్, ఫయాజ్, మజర్ తదతరులు ఉన్నారు.




సిద్దిపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చేర్యాల నాయకులు



దీక్షదివస్‌లో పాల్గొనేందుకు వెళుతున్న బిఆర్ఎస్ నాయకులు



దీక్షాదివస్‌లో తెలంగాణ తల్లికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే



జహీరాబాద్‌లో దీక్షా దివస్ వేడుకలు

# బిఆర్ఎస్ దీక్షాదివస్ విజయవంతం

**చేర్యాల, నవంబరు 29, ప్రభాతవార్త:** తెలంగాణ మలి దశ ఉద్యమాన్ని మలుపు తిప్పిన కేసిఆర్ నవంబర్, 29, 2009న చేపట్టిన నిరాహార దీక్షను మరోసారి గుర్తు చేసుకుంటూ శుక్రవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షా దివస్ కార్యక్రమానికి చేర్యాల నుండి శుక్రవారం బారి ఎత్తున బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. నాడు కెసిఆర్ తలపెట్టిన దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కీలకఘట్టంగా భావించి ఆ రోజును దీక్షా దివస్‌గా జరుపుకుంటు న్నారు. ఈసందర్భంగా దీక్షా దివస్ కార్యక్రమానికి తరలివెళ్తున్న క్రమంలో తాజా మాజీఎంపిపి వుల్లంపల్లి కర్ణాకర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చు డో-కెసిఆర్ సచ్చుడో అనే నినాదంతో ఆరోజు తల పెట్టిన దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక కీలక ఘట్టం అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల దశాబ్ధాల కలను సాకారం చేసే క్రమంలో తన ప్రాణాలను పణంగా పెట్టి సకలజనులనుఏకంచేసి, శాంతియుతపోరాటంలో రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కెసిఆర్ ఉద్యమ ప్రస్థానం ప్రపంచానికే ఆదర్శమని కొనియాడారు. కార్యక్రమానికి తరలివెళ్ళిన వారు మండలపార్టీ అధ్యక్షులు అనంతుల మల్లేశం, బిఆర్ఎస్ నాలుగు మండలాల యూత్ ఇన్‌చార్జీ శివగారి అంజయ్య, టిఆర్ఎస్వివిద్యార్థి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు, నాయకులుకోతిదాసు, మహేందర్‌రెడ్డి, తాండ్ర సాగర్ ఉన్నారు.

**రామచంద్రాపురంలో..**

**రామచంద్రాపురం, నవంబరు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 29వ తారీఖున నిర్వహించనున్న దీక్షదివస్ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారతీ నగర్ కార్పోరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శ్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజ కవర్గం నుంచి బిఆర్ఎస్ నేతలు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజ ాప్రతి నిధులు, మహిళాసంఘాలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో శుక్రవారం తరలి వెళ్లారు. బిఆర్ఎస్‌కు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, మాజీ మంత్రులు తన్నీరుహరీష్‌రావు, కల్వకుంట్ల తారకరామారావులకు అనుకూలంగా నినాదాలు చేస్తూ తరలివెళ్లారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నేత వెన్న వరం ఆదర్శ్ రెడ్డి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టుకుమార్ యాదవ్, తెల్లాపూర్ మాజీసర్పంచ్ సోమిరెడ్డి, తెల్లాపూర్ వైస్ చైర్మన్ రాములుగౌడ్, రామచంద్రాపురం మాజీ కార్పోరేటర్ తొటఅంజయ్య, నాయకులు పాల్గొన్నారు.

**ఉద్యమాన్ని ఉవ్వెత్తులేపిన దీక్ష దివస్**

రామచంద్రాపురం, నవంబరు 29, ప్రభాతవార్త: ప్రత్యేక తెలంగాణ సాధన కోసం 2009 నవంబరు 29న మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు కేసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అంటే చేపట్టిన అమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యమయిందని బిఆర్ఎస్ రాష్ట్ర నేత వెన్నవరం ఆదర్శ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక దివస్ కార్య క్రమంలో ఆదర్శ్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ జాతి పితగా నిలిచిన కేసిఆర్‌ను సిఎం రేవంత్‌రెడ్డి చెలకలన చేసి మాట్లాడటం తెలంగాణ బిడ్డలను దూషించడమే అని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు నాటి బిఆర్ఎస్ పాలనను, ప్రస్తుత కాంగ్రెస్ పాలనను బేరీజు వేసుకుంటున్నారని, ఎన్నికలు ఎప్పుడు వచ్చినా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌కు బొంద పెట్టడం తథ్యమని జ్యోషం చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలుపాల్గొన్నారు.

**-దీక్ష దివస్‌లో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**నారాయణఖేడ్‌టౌన్, నవంబరు 29, ప్రభాతవార్త:** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు 14 ఏండ్ల పాటు సుధీర్ఘ పోరాటంతో పాటు 2009 నవంబరు 29న కేసిఆర్ సచ్చుడ తెలంగాణ వచ్చుడో నినాదంతో చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ సాధ్యమయిందని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కందిలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన దీక్ష దివస్‌లో భూపాల్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ చేసిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చేయకుంటే గ్రామాల్లో కాంగ్రెస్ నేతలను ఉరికించి కొడతారని హెచ్చరించారు. కార్యక్రమంలోపార్టీ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా ఇంచార్జి దేవి ప్రసాద్, జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటిమాణిక్‌రావు, మాజీజడ్పీచైర్మన్ మంజు శ్రీ జైపాల్‌రెడ్డి, మాజీఎమ్మెల్యేలు చంటి క్రాంతి కిరణ్, డిసిఎంఎ్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, నాయ కులు మాణిక్యం ముదిరాజ్, ఆదర్శ్‌రెడ్డి, వెంకటేశం గౌడ్, బీర్ల ఐలయ్య, నారాయణఖేడ్ మాజీ జడ్పీటిసి సభ్యులు, తాజీ మాజీ ఎంపిపి అధ్యక్షులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసి సభ్యులు, నియోజకవర్గంలోని ఆయా మండల ాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**నారాయణఖేడ్ టౌన్‌లో**

**నారాయణఖేడ్ టౌన్, నవంబరు 29, ప్రభాతవార్త:** జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన దీక్ష దివస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ తల్లి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పూలమాల వేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్,**

**సిర్గాపూర్, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో దీక్షా దివస్ కార్యక్రమాన్ని పురష్కరించుకుని శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులుయాదరావు, గ్రామయూత్ అధ్యక్షులు నర్సాగౌడ్‌లు మాట్లాడుతూ కేసిఆర్ సచ్చుడో... తెలంగాణ వచ్చుడో అంటూ 2009 నవంబరు 29న రాష్ట్ర సాధన కోసం అమరణ నిరాహార దీక్ష ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మహేందర్‌గౌడ్, వసీం, భూమయ్య, రషీద్, గఫర్, దత్తురావు, పీరయ్య తదితరులు పాల్గొన్నారు

**దీక్ష దివస్‌కు తరలివెళ్లిన ఎమ్మెల్యే**

**జహీరాబాద్, నవంబరు 29,** ప్రభాతవార్త: సంగారెడ్డి జిల్లా బిఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించే దీక్షదివస్‌కార్యక్రమానికి శుక్రవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తరలివెళ్లారు. కేసిఆర్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ ఎమ్మెల్యే కార్యక్రమానికి పయనమయ్యారు. దీక్ష దివస్‌కు తరలివెళ్లిన వారిలో డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ జి గుండప్ప, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, నాయకులు జి విజయ్‌కుమార్, మోయిద్దీన్, షేక్ ఫరీద్, చందం, యాకూబ్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానికి సైనికుల్లా పనిచేద్దాం : చింత ప్రభాకర్

**కంది, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రజా సమస్యలను, చేసిన హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటానిని ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త, రైతులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన కందిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన దీక్ష దివస్‌ను పురష్కరించుకుని చింత ప్రభాకర్ మాట్లాడుతూ కేసిఆర్ చేసిన అమరణ నిరాహార దీక్ష మూలంగానే ప్రత్యేక తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు మహారెడ్డి భూపాల్‌రెడ్డి, చంటి క్రాంతి కిరణ్, మాజీ జడ్పీ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, మందుల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.




## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**పాపన్నపేట, నవంబరు29, ప్రభాతవార్త:** పాముకాటుకు గురై చికిత్స అందుకుంటూ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల కేంద్రమైన పాపన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన పెద్ద కటికే నబీసాబ్ (36) వ్యాపారం చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడన్నారు. ఈ నెల 23న జీవాలకు మేత కొరకు గ్రామ శివారులోకి తీసుకుని పోగా పాము కాటుకు గురికావడంతో కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం మెదక్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చేర్పించారు. నబీసాబ్ పరిస్థితి విషయమంగా మారడంతో గురువారం సాయంత్రం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ శుక్రవారం తెల్లవాజు జాము కానరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడి సోదరుడు షాదుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## ప్రజాపాలన వార్షికోత్సవాలు ఘనంగా జరుపుకుంటాం

**-విలేఖరులతో మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి**



విలేఖరులతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి

**న్యాల్‌కల్, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎనములు రేవంత్‌రెడ్డి ప్రజా పాలన సాగిస్తున్నారని జహీరాబాద్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, మండలంలోని మెటల్‌కుంట మాజీ సర్పంచ్ గుండంగారి తిరుపతిరెడ్డి అన్నారు. శుక్రవారం మెటల్‌కుంటలో స్థానిక విలేఖరులతో కాంగ్రెస్ నాయకులతో కలిసి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ చేసిన ప్రతి హామిని అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 5వందలకు వంట గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల కరెంట్ సరఫరా, 2 లక్షల రూపాయల పంట రుణాల మాఫీ (పలు కారణాలతో కొందరి మాఫీకాలేదు, త్వరలోనే అర్హులందరి రుణాలు మాఫీ అవుతాయి), సన్న బియ్యంకు 500 బోనస్, త్వరలోనే రైతులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు జరుగుతుందన్నారు. రైతులకు ఏక కాలంలో 2 లక్షల రూపాయలు మాఫీ చేయడంతోనే పలు పథకాల అమలు ఆలస్యం అవుతోందని, చేసిన హామీలను ప్రభుత్వం పక్కాగా అమలు చేస్తుందన్నారు. గతంలో సైతం కాంగ్రెస్ హయాంలోనే రైతులకు ఏక కాలంలో పంట రుణాలు మాఫీ చేసిన ఘనత ఉందని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు సుల్తాన్ జనార్ధన్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, మాణిక్‌రెడ్డి, బిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిర్గాపూర్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగుల నిరసన

**సిర్గాపూర్, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో సమగ్ర శిక్ష ఉద్యోగులు శుక్రవారం కార్యాలయం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఆర్పీ శివకుమార్ మాట్లాడుతూ గత2 దశాబ్దాలుగా చాలీ చాలని వేతనాలతో పని చేస్తున్నామని, కుటుంబ పోషణ భారంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరతో మూడు పూటలా మూడేళ్ల నోట్లోకి వెళ్లే పరిస్థితి లేకుండా పోయిందిన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి వేతనాలు పెంచాలని శివకుమార్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఆర్‌పిలు, ఐఈఆర్పిలు, ఆపరేటర్లు, మేసెంజర్లు పాల్గొన్నారు.

## వంతెన శంకుస్థాపనకు ఎంపి హాజరు

**ఝరాసంగం, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్యారవరం గ్రామం శివారులోని వాగుపై 3 కోట్ల రూపాయలతో నిర్మించే వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసేందుకు ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ హాజరవుతున్నట్లు పార్టీ నాయకులు, అధికారులు పేర్కొన్నారు. ఈ నెల 30న మధ్యాహ్నం నిర్వహించే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపి పాల్గొని శంకుస్థాపన చేస్తారన్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంలో మహిళా ఇందిరా క్యాంటీన్‌ను ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావుతో కలిసి ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమానికి సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి హాజరవుతున్నట్లు ఎంపిడిఓ సధాకర్, ఏపిఎం టికె నాయక్‌లు తెలిపారు.

## మధ్యాహ్న భోజన వంటకార్మికులకు అవగాహన కార్యక్రమం

రామాయంపేట ఎంఈవో శ్రీనివాస్



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంఈవో శ్రీనివాస్

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 29,** ప్రభాతవార్త :పాఠశాలల్లో విద్యార్థులకు శుద్దమైన నీటితో వంట చేసిన ఆహారాన్ని అందించాలని రామాయంపేట మండల విద్యాధికారి శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నాడు మండల విద్యాధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండల మధ్యాహ్న బోజన కార్మికులకు ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా విద్యాధికారి, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మిడ్ డే మీల్స్ అన్ని జాగ్రత్తలు తీసుకొన్నతర్వాతనే వంటచేయాలన్నారు. నాణ్యమైన, రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని సూచించారు. అంతే కాకుండా మధ్యాహ్న బోజనము తయారు చేయు వంట సిబ్బంది పాటించవలసిన పలు సూచనలను తెలియజేశారు. వంట గదిని శుభ్రముగా ఉంచుకోవాలని, వంటకు వాడేవంటపాత్రలను వేడినీటితో శుభ్రముగా కడిగి సిద్దము చేసుకోవాలని అన్నారు. అలాగే ఒకరోజు ముందే వంటకు వాడే బియ్యంలో పురుగు, పుట్రా లేకుండేలా చెరిగి శుభ్రము చేసుకొని వాడాలన్నారు. ముఖ్యంగా తుట్టలు పట్టి బియ్యాన్ని వాడరాదని, పుచ్చు పట్టిన కూరగాయలను, మురిగిపోయిన ఆకుకూరలను ఎట్టి పరిస్థితుల్లోను వంటకు వాడరాదన్నారు. కూరగాయలను కచ్చితంగా ఉప్పు నీటితో కడగాలని చెప్పారు. నాసిరకమైన, తక్కువ ధరకు దొరికే పప్పులు, నూనెలు, చింతపండు, మిరప్పొడి, ఉప్పు మొదలకు వంటచేసేవారు ఎప్పటికప్పుడు రెండు చేతులను సబ్బుతో చక్కగా కడుక్కోవాలని, తలకు విధిగా క్యాప్ ధరించాలని చెప్పారు. కుళ్లిన కోడిగ్రుడ్లను ఎట్టిపరిస్థితులలో కూడా విద్యార్థులకు పెట్టవద్దనితెలిపారు. ఈకార్యక్రమంలో సంతోష్, మండలంలోని పాఠశాలలో పనిచేసే వంట కార్మికులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న ప్రభుత్వం

**ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్**

**రామాయంపేట మున్సిపాలిటీ, నవంబర్ 29, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పాలన సంవత్సరం గడవకముందే 51 మంది విద్యార్థుల ప్రాణాలను బలిగొన్నదని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బండారి ప్రశాంత్ తీవ్రస్థాయిలో విమర్శించారు. శుక్రవారం నాడు ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రామాయంపేట పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద గురుకుల పాఠశాలలో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏవిధంగా ఆడుకుందో, ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల జీతితాలతో ఆడుకుంటుందని, కనీస వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. మధ్యాహ్నం భోజనం వల్ల ఫుడ్ పాయిజనై ఎంతో మంది విద్యార్థుల అస్వస్థకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురయ్యారన్నారు. వారంతా మృత్యువుని జయించి బతికారని, అలా ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుందని అన్నారు. ఈ రాష్ట్రంలో మద్యానికి మంనరతి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి లేడు అని తీవ్ర స్థాయితో విరుచుకుపడ్డారు. ఈ ప్రభుత్వం విద్యార్థుల గురించి అసలు పట్టించుకోవడం లేదన్నారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారని, ఎక్కడైనా ఏమైనా సంఘటనలు జరిగితే అధికారులు అస్సలు స్పందించడం లేదని దుయ్యబట్టారు. అధికారులు కేవలం ప్రాణాలు కోల్పోతేనే స్పందిస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికే 51 మంది విద్యార్థులు ప్రాణాలను కోల్పోయారని, అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి అసలు కనీస సోయిలేకుండా, నిమ్మకు నీరెత్తని చందంగా ప్రభుత్వం వ్యవహార శైలి కనిపిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పుడైనా స్పందించి, హాస్టల్ విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి హరి, సంయుక్త కార్యదర్శి అర్జున్, నవీన్ కార్యకర్తలు నరేందర్, శివ, నరేష్, దుర్గాప్రసాద్, ప్రణయ్, విక్రమ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.




రామాయంపేటలో నిరసన తెలుపుతున్నఎబివిపి కార్యకర్తలు

# చలి పంజా...గజ గజ వణుకుతున్న జనం

**-తగ్గిన ఉష్ణోగ్రత-మూలకు చేరిన ఏసిలు, కూలర్లు**

**-స్వెటర్లు, మంకీ క్యాపులకు పెరిగిన డిమాండ్**

**పుల్‌కల్, నవంబరు 29, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలో చలి పంజా విసురుతోంది. గత వారం రోజులుగా ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టడంతో చలి తీవ్రత పెరగడంతో ప్రజలు రాత్రి పగలుతేడా లేకుండా గజగజ మంటూ వణుకుతున్నారు. ఇండ్లలోని ఫ్యానులు, కూలర్లు, ఏసిలు మూలకు చేరిపోయాయి. గ్రామాల్లో విద్యుత్ వినియోగంసగానికిపైగా తగ్గిపోయింది. ఇండ్లలోని రగ్గులు, బొంతలు బయటకు తీసి కప్పు కుంటూ రాత్రిళ్ళు నిద్రపోతున్నారు. ఇంటి బయటకు వెళ్లాలంటే స్వెటర్లు, మంకీ క్యాపులు అవసరం కావడంతో వాటికి డిమాండ్ పెరిగింది.

తమ పనులు చేసుకునేందుకు తెల్లవారు జాము, సాయంత్రం సమయాల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. చిన్నారులు, వృద్దులు చలికివణుకుతూ జ్వారాలకు గురవుతున్నారు. ఇంటి ముందర, వ్యవసాయ పొలాల వద్ద ప్రజలు, రైతులు ఉదయం, సాయంత్రం చలి మంటలు కాచుకుంటూ వస్తున్నారు. వాతావరణంలోవచ్చినమార్పుల మూలంగా చినారులు, వృద్దులు వైరల్ ఇన్ఫెక్షన్‌లకు గురయ్యే ప్రమాదం ఉందని, అందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, శరీరం చల్లబడితే హైపోతెర్మియో సమస్యలు వస్తుంటా యని, అందుకుకుటుంబ సభ్యులు చిన్నారులు, వృద్దుల పట్లజాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తున్నారు. చిన్నారులు, వృద్దులు ఉదయం 8 గంటల వరకు ఇంటి బయటకు పోకుండా సాయంత్రం 6గంటల తర్వాత ఇంటి బయట ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలనివైద్యులు అభిప్రాయాపడుతున్నారు. దగ్గు అధికమైతే మాస్కులు ధరించాలని, దగ్గు, జలుబు, జ్వరంకు గురయితే వెంటనే ఆసుపత్రులలోచికిత్సలు అందుకోవాలని వైద్యులు మండల ప్రజలకు సూచించారు.



మండలకేంద్రంలో మంటను చలికాచుకుంటున్న ప్రజలు

## సమాజ మార్పు కోసమే రాజకీయాల్లోకి..


మాట్లాడుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త:** సమాజంలో, వ్యవస్థలో మార్పుకు నిర్ణయాత్మక శక్తి రాజకీయ వేదికకు ఉంటుందని నమ్మి ప్రజాక్షేత్రంలోకి రావడం జరిగిందని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి మదనం గంగాధర్ పేర్కొన్నారు. శుక్రవారం మెదక్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంచార కుటుంబానికి చెందిన తాను చిన్నతనం నుంచి పేపర్‌బాయ్‌గా, బాల కార్మికుడిగా, ఎన్‌సిసి విద్యార్థిగా, విద్యార్థి నాయకుడిగా, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థిగా, క్రీడాకారుడిగా అంచలు అంచెలుగా స్వశక్తితో ఎదిగి 22 ఏళ్ల వయస్సులోనే ఎస్ఐగా విధుల్లో చేరడం జరిగిందన్నారు. 26ఏళ్ల పాటు ఉద్యోగరీత్యా సేవలందించి డిఎస్పీగా ఫలవంతంగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. పోలీసు శాఖలో చేసిన సేవలను గుర్తించిన ప్రభుత్వం ముఖ్యమంత్రి సర్వోన్నత పథకం, కఠిన సేవ పథకం, ఉత్తమ సేవ పథకంతో పాటు 200 అవార్డులను అందజేసినట్లు తెలిపారు. సమాజంలో మార్పు కోసం డిఎస్పి ఉద్యోగాన్ని వదిలిపెట్టి ప్రజాక్షేత్రంలోకి రావడం జరిగిందన్నారు. ప్రజల సమస్యలు, లోటుపాట్ల గురించి తెలుసుకోవడం జరిగిందన్నారు. ప్రజాక్షేత్రంలో మార్పు దిశగా పయనించేందుకు రాజకీయ వేదికను ఎంచుకున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కరీంనగర్, నిజామాబాద్, అదిలాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్నట్లు తెలిపారు. గ్రాడ్యుయేట్స్ గొంతుకగా పని చేసేందుకు సన్నద్ధమైనట్లు వివరించారు. పట్టభద్రులు ఆలోచించి ఆశీర్వదించి అవకాశమిచ్చి చట్ట సభకు పంపించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. సరైన అభ్యర్థిని ఎన్నుకున్నామనే సూచన సమాజానికి ఇవ్వాల్సిన అవసరం పట్టభద్రులపై ఉందన్నారు. అన్ని రంగాల్లో అవగాహన ఉన్న వ్యక్తిగా తనను ఎన్నుకోవాలని కోరారు.

## రోడ్లపై ఆరబోసే ధాన్యంతో వచ్చే ప్రమాదాల నివారణ


ప్రదర్శన గురించి వివరిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు ఏజాజ్ సుల్తానా

**కొల్చారం, నవంబరు 29, ప్రభాతవార్త:** రోడ్లపై ధాన్యం ఆరబోసే సమయంలో ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని చిన్న ఘనపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏజాజ్ సుల్తానా అన్నారు. శుక్రవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని వెస్లీ పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్‌కు చిన్న ఘనపూర్ ఉన్నత పాఠశాల 8వ తరగతి విద్యార్థిని పవిత్ర, గైడ్ ఉపాధ్యాయులు రమణ కుమార్ రోడ్లపై వడ్లు ఆరబెట్టే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఎలా నివారించవచ్చో సైన్స్ ఫెయిర్‌లో తమ ప్రాజెక్టును ప్రదర్శించారు. రాత్రిపూట వాహనాలు రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో వడ్ల కుప్పల వద్ద ఏర్పాటు చేసిన టార్పాలిన్ సెన్సార్లతో వాహనం సైడ్‌కు వెళ్లేలా లేదా ఆగిపోయేలా ఏర్పాట్లు చేశామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎజాజ్ సుల్తానా, ఉపాధ్యాయులు రమణ కుమార్, విద్యార్థులు ఉన్నారు.

## ఎమ్మెల్యేకు విగ్రహ ప్రతిష్ఠ ఆహ్వానపత్రిక


ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డికి ఆహ్వానపత్రికను అందజేస్తున్న ఆలయ కమిటీసభ్యులు

**వెల్దుర్తి, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చర్లపల్లి తండాలో జగదాంబ మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని డిసెంబర్ 3 నుండి 5వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని సేవాలాల్ మహారాజ్ ఆలయ కమిటీ సభ్యులు దుర్గ్యా, నందులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డిని కలిసి విగ్రహప్రతిష్ఠ మహోత్స ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, చర్లపల్లి తండావాసులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై చెత్త వేయొద్దంటున్న మున్సిపాలిటీ


చెత్త వేయరాదని బోర్డు పెట్టినప్పటికీ అక్కడే చెత్త వేసిన దృశ్యం

**అమీన్ పూర్, నవంబరు 29, ప్రభాతవార్త:** కాలనీలో అందరూ చదువుకున్న వ్యక్తులే.. కానీ చదువుకోని అజ్ఞానులుగా వ్యవహరిస్తున్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో రామచంద్రపురం నుండి జయలక్ష్మి నగర్ కాలనీకి వెళ్లే దారి పొడవునా తరచూ చెత్త వేయడంతో వాహనదారులు, పాదచారులు చెత్త, దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ సిబ్బంది చెత్తను శుభ్రం చేయడం జరిగింది. తాజాగా ఇచ్చట చెత్త వెయ్యరాదని, చెత్త వేసినచో 1000 రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని, ఇది సిసి కెమెరా పర్యవేక్షణలో ఉందని మున్సిపల్ అధికారులు పలుమార్లు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినా కన్నులకు కనిపించని కబోధుల్లా వ్యవహరిస్తూ చదువుకున్న అజ్ఞానులు తమ తీరును మార్చుకోకుండా చెత్త వేయడం జరుగుతుంది. ఇప్పటికైనా వీరి తీరు మారుతుందా, లేదా వేచి చూద్దాం.

# విద్య, వైద్య రంగాలకే అధిక ప్రాధాన్యం

### -నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి


మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**పెద్ద శంకరంపేట, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రజాసంక్షేమంతో పాటు మెరుగైన విద్య, వైద్య సేవలు అందించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం ఇస్తున్నట్లు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మన ఊరిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా 3కోట్ల 10లక్షల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఇప్పటికే 2లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. త్వరలోనే రైతు భరోసా కింద రైతులకు బ్యాంకు ఖాతాలలో డబ్బులు జమ చేస్తామన్నారు. అర్హులైన వారందరికీ నూతన రేషన్ కార్డులను త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేస్తుందని పేర్కొన్నారు. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఒకరికి కూడా నూతన రేషన్ కార్డులను ఇవ్వలేదని విమర్శించారు. నిరుపేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేసిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాయిని మధు, నారాగౌడ్, ఆర్ఎన్. సంతోష్ కుమార్, అలుగుల సత్యనారాయణ, దాచా సంగమేశ్వర్, విగ్రం రాజన్ గౌడ్, మాజీ ఎంపిపి రాజు, కుంట్ల రాములు, సుభాష్ గౌడ్, గంగారెడ్డి, పున్నయ్య, లక్ష్మణ్, ఆయా గ్రామాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో మసీదు తొలగింపు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రాజాగౌడ్

**రాయపోల్, నవంబరు 29, ప్రభాతవార్త:** ప్రభుత్వ భూమిలో నిర్మించిన మసీదును తొలగించడం సంతోషకరమని బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా రాయపోల్ మండలం రామారంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇటీవల రాయపోల్ మండలం రామారం గ్రామశివారులో ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన మసీదును అధికారులు తొలగించడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. దరఖాస్తు చేసిన వెంటనే స్పందించిన రెవెన్యూ, పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజిరెడ్డి, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, బిజెపి నాయకులు రాజిరెడ్డి, ప్రవీణ్‌గౌడ్, స్వామి, గణేష్, నర్సింలు, చందు, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దీక్షాదివస్‌కు తరలిన బిఆర్ఎస్ నాయకులు


మాజీ ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డితో దీక్షాదివస్‌కు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**కంగ్టి, నవంబరు 29, ప్రభాతవార్త:** సంగారెడ్డిలో జరిగిన దీక్షాదివస్ కార్యక్రమానికి కంగ్టి మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. శుక్రవారం ఉదయం కంగ్టిలో జెండా ఊపి బిఆర్ఎస్ నాయకులు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో అమరులైన వారికి స్మరించుకొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణ, రమేష్‌పాటిల్, బిఆర్ఎస్ నాయకులు విశ్వనాథ్, సంజీవ్‌పాటిల్, సిద్ధుపాటిల్, బస్వరాజ్‌పాటిల్, సచిన్‌పాటిల్, పవన్‌పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి చొరవతో చెక్కు మంజూరు

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త:** హవేలి ఘనపూర్ మండలం సర్ధన గ్రామానికి చెందిన వీణా వాణి అనారోగ్య కారణంగా తీవ్ర అస్వస్థతకు గురై దీర్ఘకాల చికిత్స చేయాలని వైద్యులు సూచించారు. ఆసుపత్రిలో ఖర్చులు స్థాయికి మించి కావడంతో ప్రభుత్వం నుండి సహాయం అందించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసి అనారోగ్య సమస్యలపై పూర్తి సమాచారం అందించడంతో వారు సానుకూలంగా స్పందించి సిఎంఆర్ఎఫ్ నుండి 60 వేల రూపాయల చెక్కును మంజూరు చేయించారు. ఈ చెక్కును శుక్రవారం బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ కిసాన్ మోర్చ అధ్యక్షుడు సత్యనారాయణ, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్. రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, మండల అధ్యక్షులు బికొండ రాములు, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**కొండపాక, నవంబరు 29, ప్రభాతవార్త:** పాఠశాలల్లో, హాస్టళ్లలో, గురుకులాల్లో, విద్యా సంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని విద్యా కమిషన్ సభ్యురాలు జోత్స్నరెడ్డి సూచించారు. శుక్రవారం కమిషన్ సభ్యులు కొండపాక మోడ్ స్కూల్‌ను, ప్రాథమిక పాఠశాలను వారు సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని, పాఠశాలల చుట్టు పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యా కమిటీ సభ్యులు జీనత్, ఎల్లంకి డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## సర్కారు క్రీడలకు పెద్దపీట వేస్తుంది


మ్యాన్ ఆఫ్‌ది మ్యాచ్ అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సాకి అనంద్

**సిద్దిపేట రూరల్, నవంబరు 29, ప్రభాతవార్త:** క్రీడారంగానికి సిఎం రేవంత్‌రెడ్డి సర్కారు పెద్ద పీట వేస్తుందని..టోర్నీలను గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులు సద్వినియోగం చేసుకోని తమలో దాగి ఉన్న ప్రతిభను చాటాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాకి అనంద్ అన్నారు. సిద్దిపేట మినీస్టేడియంలో సిఎం ర్దేవంత్‌రెడ్డి జన్మదినం సందర్భంగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను శుక్రవారం ఆయన టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో విజయం సాధించిన జట్లుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లను అందించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారులో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఇలాంటి పోటీలు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. గెలుపోటములు సహజమని ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్‌లో గెలుపుకోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చెందిరెడ్డి నరేందర్‌రెడ్డి, నాగేంద్రబాబు, శివ,నరేష్,నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో బోజనాల తనిఖీ



హాస్టల్‌లో బోజనాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

**దుబ్బాక, నవంబరు 28, ప్రభాతవార్త:** పిల్లల్లకు పెట్టే భోజనం నాణ్యతో పాటుగా ఆరోగ్యకరమైన అహారం అందించాలని దుబ్బాక తహాశీల్దార్ సంజయ్ కుమార్, మండల ప్రజపరిషత్ అభివృద్ధి అధికారి భాస్కర శర్మ గరుకుల పాఠశాల అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం దుబ్బాక మండల పరిధిలోని రామక్కపేట గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను దుబ్బాక తహాశీల్దార్, ఎంపిడిఓ, వైద్యాధికారిని హిమబిందులతో కలసి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్య కరమైన అహారం అందించాలని పాఠశాల అధికారులను కోరడం జరిగింది. ఫుడ్ మెనూ ప్రకారం అహారం అందించడం జరుగుతుందా, లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకోవాడం జరిగిందని తెలిపారు. గత మూడు రోజుల క్రితం బియ్యం కొంచెం ఉడికీఉడకని అన్నం పెట్టరాని చెప్పగా అధికారులు వెంటనే స్పందించారు. నాణ్యమైన బియ్యాన్ని అందిస్తామని తెలిపారు. వీరి వెంట అధికారులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

**హుస్నాబాద్ టౌన్, నవంబరు 29, ప్రభాతవార్త:** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకునిగా పని చేస్తున్న వొడ్నాల చంద్రమౌళికి శ్రీరామానంద తీర్థ మరాట్వాడ యూనివర్సిటీ నాందేడ్ మహారాష్ట్ర వారు ఫైనాన్షియల్ పెర్ఫార్మెడ్ ఎవాల్యూషన్ యూజింగ్ కెమల్స్ మోడల్ ఇన్ బ్యాంకింగ్ సెక్టార్ తులనాత్మక అధ్యయనం అనే అంశంపై డాక్టర్ వాంకేడే, డాక్టర్ జాదవ్ మార్గదర్శనంలో ఇటీవల పిహెచ్‌డి డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ నేపద్యంలో శుక్రవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయగిరి భిక్షపతి ఉపాధ్యాయ బృదం చంద్రమౌళిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# విద్యార్థుల ప్రాణాలతో ఆడుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం


నిరసన తెలుపుతున్న ఏబివిపి నాయకులు

**మెదక్‌మున్సిపాలిటీ, నవంబరు 29, ప్రభాతవార్త:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబివిపి) మెదక్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మెదక్ పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ఆత్మహత్యలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబివిపి రాష్ట్ర సభ్యుడు ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఏ విధంగా ఆడుకుందో, ఈప్రభుత్వం కూడా విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటుందని, కనీస వసతులు లేక విద్యార్థులు అష్టకష్టాలు పడుతున్నారన్నారు. మధ్యాహ్నభోజనం వల్ల ఫుడ్ పాయిజన్ అవ్వడంతో ఎంతోమంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారని, ఒకే సంవత్సరంలో 886 మంది విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు గురయ్యారని, వారు మృత్యువుని జయించి బతికారని అన్నారు. ఒక సంఘటన జరిగి మరవకముందే ఇంకో సంఘటన జరుగుతుందని, ఈ రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు.. కానీ విద్యకు మంత్రి లేడని, ఈ ప్రభుత్వం విద్యార్థుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. మధ్యాహ్నభోజనంలో నాణ్యత లేని భోజనం వడ్డిస్తున్నారని, ఎక్కడైనా ఏదైనా సంఘటన జరిగితేగాని అధికారులు స్పందించడం లేదని, అంటే ప్రాణాలు కోల్పోతేనే వీరు స్పందిస్తారా అని ప్రశ్నించారు. ఇప్పటికే 51మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని, అయినా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం సోయి లేకుండా ఎక్కడున్న గొంగళి అక్కడే ఉన్నట్లు వారి వ్యవహార శైలి కనిపిస్తుందన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి ఇప్పుడైనా స్పందించి గురుకుల విద్యార్థుల జీవితాలను బాగు చేయాలని కోరుతున్నామని అన్నారు. లేని యెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్, నగర కార్యదర్శి అనిల్, సంయుక్త కార్యదర్శి కార్తికేయ, హరి, నాగరాజు, అర్జున్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం అభివృద్ధి చెందడానికి సైన్స్ ఫెయిర్ ముఖ్యం


జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి
జిల్లా విద్యాధికారి రాధాకిషన్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసినిరెడ్డి

**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త:** భారతదేశం శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధి చెందాలంటే విద్యార్థులకు చిన్నప్పటి నుండే ఇన్స్‌పైర్, వైజ్ఞానిక ప్రదర్శనల అవసరం ఎంతగానో ఉందని ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి వెల్లడించారు. మెదక్ పట్టణంలోని వెస్లీ కళాశాల ఆవరణలో శుక్రవారం మెదక్ జిల్లా స్థాయి ఇన్స్‌పైర్, వైజ్ఞానిక ప్రదర్శన ప్రారంభమైంది. రెండురోజుల పాటు జరగనున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులలో దాగి ఉన్న ప్రతిభను బయటకు తీయడానికి ఈ ఇన్స్‌పైర్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా సైన్స్ మానవ మనుగడ అభివృద్ధి చెందడానికి ప్రోత్సహించాలే తప్ప ప్రపంచ వినాశనానికి ఉపయోగించవద్దని సూచించారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి రాధాకిషన్ మాట్లాడుతూ సైన్స్ అనేది అపారమైనదని పేర్కొన్నారు. అనంతరం గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసినిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో జిజ్ఞాస పెంపొందించడానికి ఇన్స్‌పైర్, సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

## కెసిఆర్ గురించి మాట్లాడితే మాడి మసైపోతావ్


దీక్షాదివస్‌లో మాట్లాడుతున్న పద్మాదేవవేందర్‌రెడ్డి, సునితాలక్ష్మారెడ్డి


**సంగారెడ్డి బ్యూరో, నవంబరు 29, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్ ఆఫీస్ వద్ద జరిగే బిఆర్ఎస్ పార్టీ దీక్షాదివస్‌లో కెసిఆర్ గురించి మాట్లాడితే మాడి మసైపోతావ్ అని, తెలంగాణ రాష్ట్రానికి నాంది పలికిన రోజును మననం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డిలు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని హెడ్ పోస్ట్‌ఆఫీస్ వద్ద దీక్షాదివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పద్మాదేవేందర్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ కెసిఆర్ ఉద్యమం చేసేటప్పుడు ఎంతోమంది అవహేళన చేశారని, ధర్నాలు, పోరాటాలు, పాదయాత్రలు, రాస్తారోకోలు, రైల్‌రోకోలు చేయడం, కెసిఆర్ ఆమరణ నిరహార దీక్ష చేపట్టటం వల్లనే తెలంగాణ తెచ్చుకున్నామని తెలిపారు. రైతుల పరిస్థితి ఆగమ్య గోచరంగా ఉండేదని, ఆడబిడ్డలకు మంచి నీటి గోస ఉండేదన్నారు. కెసిఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడం ఎవరి వల్ల కాదని, పాదయాత్ర చేస్తామని అల్టిమేటం ఇస్తేనే పంటను కొన్నారని తెలిపారు. చిన్న సంఘటన జరిగినా పాదయాత్రతో భరతం పడతామని చెప్పారు. ఏడాది అవకాశం ఇచ్చాం, ఇక మీపని పడతామని, అధ్వాన్నమైన పాలన జరుగుతుంద న్నారు. కెసిఆర్ దీక్ష వల్లనే తెలంగాణ సాధించుకున్నామని తెలిపారు. రేవంత్ పాలనలో హామీలను నెరవేర్చకపోగా అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీల్లో దివ్యాంగుల ప్రతిభ


విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, నవంబరు 29, ప్రభాతవార్త:** హైదారాబాద్‌లో ఇటీవల అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన పోటీల్లో మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ ఆదర్శపాఠశాల, కళాశాలకు చెందిన దరిపల్లి లిఖిత్ 8వ తరగతి క్యారం బోర్డు జూనియర్ బాలుర సింగిల్ విభాగంలో రాష్ట్రస్థాయిలో వనపర్తి జిల్లాకు చెందిన మోహన్‌పై రెండూ, ఒకటి,సెట్లతో విజయం సాధించారు. అలాగే అదే పాఠశాలకు చెందిన మరో విద్యార్థి నంద కిషోర్ షాట్ పుట్ బాలుర జూనియర్ విభాగంలో ఎస్కే జావీద్ 100 మీటర్స్ బాలుర జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొన్నారు. విజయం సాధించిన లిఖిత్‌ను పాఠశాల ప్రిన్సిపల్ పోషవేని సతీష్‌కుమార్,క్రీడాకారులు ఘనంగా సత్కారించారు. విద్యార్థులను ప్రోత్సహించిన ఫిజికల్ డైరెక్టర్ గుండి ప్రవీణ్, ఉపాధ్యాయ బృందం, డిడబ్ల్యూఓ అఫీసర్ శారదలను గ్రామస్థులు, విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు.

## దీక్షాదివస్‌కు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు


దీక్షా దివాస్‌కు తరలి వెళ్తున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు

**గుమ్మడిదల, నవంబరు 29, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివాస్ కార్యక్రమనికి పటాన్‌చెరు నియోజకవర్గం ఉమ్మడి జిన్నారం మండల నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు.

## వెల్దుర్తిలో ఘనంగా రైతు పండుగ

**వెల్దుర్తి, నవంబరు 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వెల్దుర్తి పీఏసీఎస్ కార్యాలయం ముందు రైతు పండుగ సందర్భంగా శుక్రవారం సీఈవో సిద్దయ్య ఆధ్వర్యంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రైతు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ముమ్మరంగా సాగుతున్నాయని, చాలా కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తి అయ్యాయని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించి వెంట వెంటనే బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ చేసిందని, రుణమాఫీ కానీ రైతులకు కూడా త్వరలోనే మాఫీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.